## రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

కాజీపేట, నవంబర్ 3 : రైలుకింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం జరిగింది. కాజీపేట జీఆర్పీ సీఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. కడిపికొండ బ్రిడ్జి సమీపంలోని వాషింగ్ సైడ్ లూప్ లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి వయసు 35-40 ఏండ్ల మధ్య ఉంటుందని, కుడి చేతిపై ఎంపీ పింకీ అనే పచ్చబొట్టు ఉందన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. ఎవరైనా సంబంధీకులుంటే కాజీపేట జీఆర్పీ స్టేషన్ లేదా 9959425483 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

ఖానాపురం, నవంబర్ 3 : పురుగుల మందు తాగిన విద్యార్థిని చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన బిక్కుసాబ్, షాహనాజ్ దంపతుల కుమార్తె ఆఫ్రిన్ (17) నర్సంపేటలోని ముస్లిం మైనారిటీ కళాశాల హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. కొద్ది రోజుల క్రితం కళాశాలకు దసరా సెలవులు ఇవ్వడంతో ఇంటికి వచ్చింది. సెలవులు ముగియగానే అక్టోబర్ 31న తండ్రి కళాశాలకు వెళ్లమని చెప్పడంతో ఆఫ్రిన్  మనస్తాపానికి గురై పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవ్‌గౌడ్ తెలిపారు. కాగా, ఆఫ్రిన్ మృతదేహాన్ని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షుడు వెంకటనర్సయ్య, సర్పంచ్ సోమయ్య సందర్శించి నివాళులర్పించారు.

# కాంగ్రెస్, బీజేపీ ఉక్కిరిబిక్కిరి

- అన్ని పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరికల వరద
- హస్తం, కమలాన్ని వీడుతున్న శ్రేణులు
- అభివృద్ధికి జై కొడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థులకు మద్దతు
- ప్రచారంలో గులాబీల దూకుడు.. ప్రత్యర్థుల బేజారు
- ఖరారు కాని డోర్నకల్ కాంగ్రెస్, ములుగు, నర్సంపేట, హుస్నాబాద్ బీజేపీ అభ్యర్థులు



ఇటీవల ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నారక్కపేట యువత

వరంగల్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ వరంగల్, (నమస్తేతెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రచారంలో దూసుకుపోతున్నది. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లోని ప్రతివాడలో గులాబీ అభ్యర్థులు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మమేకమవుతుండగా, ఇంకా కొన్నిచోట్ల కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులే ఖరారు కాలేదు. మరోవైపు తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్‌ఎస్ సర్కారు చేసిన అభివృద్ధికి జై కొడుతూ కాంగ్రెస్, బీజేపీల నుంచే కాకుండా అన్ని పార్టీల నుంచి గులాబీ గూటికి వలసలు వరదలా కొనసాగుతున్నాయి. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఉమ్మడి జిల్లాలోని జనగామ, మహబూబాబాద్, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ప్రచారం పూర్తిచేయడం, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మరో అగ్రనేత హరీశ్‌రావు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బహిరంగ సభల్లో పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. దీనికి తోడు ప్రచారంలో గులాబీ అభ్యర్థులకు అన్ని వర్గాల వారు మద్దతు తెలుపుతున్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులు బీఆర్‌ఎస్‌కే జై కొడుతున్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నారు. కుల సంఘాలు సైతం బీఆర్‌ఎస్ అభ్యర్థులకే మద్దతు తెలుపుతున్నాయి. నర్సంపేట, వరంగల్‌తూర్పు, పశ్చిమం, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాల్లో వివిధ పార్టీల నుంచే కాకుండా పలు సంఘాల నేతలు, కార్యకర్తలు గులాబీ దళంలో కలుస్తున్నారు.

### వలసల వెల్లువ..

శుక్రవారం దుగ్గొండి మండలం గోపాలపురంలో కాంగ్రెస్ నుంచి పీఏసీసీ డైరెక్టర్ గోరంట్ల స్వప్న-భిక్షపతి, మూడో వార్డు మెంబర్ బోగం మాధవి రమేశ్, నారాయణ తండాలో వార్డు మెంబర్ బానోత్ కవిత, నల్లబెల్లి మండలం మేడపల్లిలో మాజీ ఎంపీటీసీ పాడియ భద్ర పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. గురువారం ఇదే దుగ్గొండి మండలంలో బీజేపీ దళితమోర్చా మండలాధ్యక్షుడు తిక్క సుభాష్ ఆ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు డేగల శ్రీనివాస్, 14వ వార్డు కాంగ్రెస్‌లోని మైనారిటీలు, నర్సంపేట మండలం మహేశ్వరంలో కమ్యూనిస్టు నేత మోతె వీరారెడ్డి, గురిజాలలో కాంగ్రెస్ నుంచి పలువురు నేతలు, నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లెలో కాంగ్రెస్ సీనియర్ నేత భూక్య సేత్‌రామ్, మేడపల్లిలో కాంగ్రెస్, బీజేపీ, గోవిందాపురం, కొండాపురం, గుండ్లపహాడ్‌లో కాంగ్రెస్ నుంచి, చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలో కాంగ్రెస్, ఎంసీపీఐ పార్టీల ముఖ్యనేతలు, హట్యతండాలో కాంగ్రెస్ కార్యకర్తలు కారెక్కారు. చెన్నారావుపేట మండలం తిమ్మరాయినిపహాడ్‌లో కాంగ్రెస్ నేతలు, యువ ఓటర్లు, దుగ్గొండి మండలం పీజీతండా నుంచి కాంగ్రెస్‌కు చెందిన 50 కుటుంబాలు, మల్లంపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఖానాపురం మండలం కొత్తూరులో కాంగ్రెస్ కార్యకర్తలు, నల్లబెల్లి మండలం రుద్రగూడెం నుంచి 20 కుటుంబాలు గూలాబీ గూటికి వచ్చాయి. నెక్కొండ మండలం చిన్నకోర్పోలు ఉపసర్పంచి ధర్మావత్ చంద్యా, మరికొందరు, నర్సంపేట నియోజకవర్గంలో యువత పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పరకాల నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నుంచి గీసుగొండ మండలం శాయంపేట ఎంపీటీసీ కాయిత భిక్షపతి ఎమ్మెల్యే చలా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సంగెం మండలం కృష్ణనగర్, నార్లవాయిలోనూ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు గులాబీ గూటికి చేరారు.

### వరంగల్ తూర్పులో..

వరంగల్‌తూర్పు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నేతృత్వంలో కాంగ్రెస్, బీజేపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు గులాబీ దళంలో చేరుతున్నారు. శుక్రవారం కాంగ్రెస్ వరంగల్ సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే అలీ, 35వ డివిజన్‌లో పోటీ చేసిన మేరుగు అశోక్, 36వ డివిజన్‌లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు లక్క శివ, 33వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ బీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ 33వ డివిజన్ అధ్యక్షుడు ముద్దెసాని శ్రీనివాస్ రాధిక ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. 35వ డివిజన్‌లో కాంగ్రెస్, బీజేపీకి చెందిన కార్యకర్తలు పలువురు, 34వ డివిజన్‌లో ఎంసీపీఐ నేత గోరంట్ల శరత్‌కుమార్, పోచమ్మ మైదాన్‌లో మైనారిటీ నేతలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఖిలావరంగల్ పడమరకోటలోని శ్రీభక్త మార్కండేయ పరపతి సంఘం నన్నపునేనికి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పోచమ్మమైదాన్‌లో ఫకీర్‌వాడ మహిళలు నరేందర్‌ను కలిసి పూర్తి మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గంగ పుత్ర సంఘం అధ్యక్షుడు, మత్స్య సహకార సంఘం సమాఖ్య రాష్ట్ర వైస్ చైర్మన్ దీటి శ్రీధర్ ఆధ్వర్యంలో గంగపుత్రులు నన్నపునేనిని కలిసి మద్దతు ప్రకటించారు.

### కాంగ్రెస్‌లో ఇంకా అసమ్మతి రాగం..

టిక్కెట్ల కేటాయింపుపై కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు ఇంకా రగులుతూనే ఉన్నాయి. పార్టీ ప్రకటించిన అభ్యర్థులకు సహకరించేది లేదని అసమ్మతి నేతలు తెగేసి చెబుతున్నారు. వరంగల్ పశ్చిమ సెగ్మెంట్‌లో జంగా రాఘవరెడ్డి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. కచ్చితంగా పోటీలో ఉంటానని ప్రకటిస్తున్నారు. పరకాల, వర్ధన్నపేట, పాలకుర్తి, జనగామలోనూ ఇదే పరిస్థితి నెలకొనగా, బీజేపీ పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది.

### ఇంకా అభ్యర్థులనే ప్రకటించలే..

నామినేషన్ల ప్రక్రియ మొదలైనా ఇప్పటికీ కాంగ్రెస్ డోర్నకల్ అభ్యర్థిని ప్రకటించలేదు. ములుగు, నర్సంపేట, హుస్నాబాద్ స్థానాలకు బీజేపీ అభ్యర్థులు ఇంకా ఖరారు కాలేదు. ఇక్కడ అభ్యర్థులు దొరక్క ఇతర పార్టీ ల నుంచి చేరే వారి కోసం బీజేపీ ఎదురు చూస్తున్నది. పరకాల, వరంగల్ తూర్పు, స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట, పాలకుర్తి, డోర్నకల్ నియోజకవర్గాల్లో కొత్తగా వచ్చిన వారికే బీజేపీ టిక్కెట్లు ఇచ్చింది. దీంతో అక్కడి పాత నేతలు కమలం అధిష్టానంపై ఆగ్రహంతో ఉన్నా రు. ఉమ్మడి జిల్లాలో బీజేపీ ఒక్క స్థానంలోనూ గెలిచే పరిస్థితి లేదని, కనీసం పోటీ ఇచ్చే విధంగానూ లేదని ఆ పార్టీ నేతలే అంటున్నారు.

## 'అరుణాచలం'కు ప్రత్యేక బస్సులు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 3 : తమిళనాడులోని అరుణాచలంలో నవంబర్ 27న జరిగే గిరి ప్రదక్షిణకు వెళ్లేందుకు సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు ఆర్ఎం జే శ్రీలత తెలిపారు. ఈ బస్సు నవంబర్ 25న రాత్రి 8 గంటలకు హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి బయలుదేరి 26వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుడి దర్శనం, మధ్యాహ్నం వెల్లూరులోని మహాలక్ష్మీ అమ్మవారి దర్శనం అనంతరం రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. అరుణాచలేశ్వరస్వామి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత తేదీ 27న మధ్యాహ్నం బయలుదేరి నవంబర్ 28న ఉదయం జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిధికి వెళ్తుందని, దర్శనానంతరం హనుమకొండకు చేరుకుంటుందన్నారు. ఈ టూర్ ధరను ఒక్కొక్కరికి రూ.4500గా సంస్థ నిర్ణయించిందని తెలిపారు. ఈ సదుపాయాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. ఈ ప్యాకేజీని tsrtconline.in లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని బస్టాండ్‌తో పాటు సమీప టీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 99592 26047, 73828 55492 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## మెడికల్ షాపులో చోరీ

ఖానాపురం, నవంబర్ 3 : మండలంలోని రామలింగయ్యపల్లెలోని మెడికల్ షాపులో గుర్తు తెలియని వ్యక్తులు రూ.45వేల నగదును అపహరించారు. బాధితుడు ఫయాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మెడికల్ షాపును గురువారం రాత్రి 9 గంటల సమయంలో మూసివేసి, శుక్రవారం ఉదయం తెరిచేందుకు వెళ్లగా, షట్టర్ ఓపెన్ చేసి కనిపించింది. కౌంటర్‌లో ఉన్న రూ.25వేల నగదుతో పాటు మినీ బ్యాంక్‌కు సంబంధించిన మరో రూ.20వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఏసీపీ విజయ్‌కుమార్



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ విజయ్‌కుమార్

సుబేదారి, నవంబర్ 3 : సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెల్ ఏసీపీ విజయ్‌కుమార్ సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం హనుమకొండ రాంనగర్‌లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు రీజినల్ కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాల బాధితులు వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఐవోబీ రీజినల్ మేనేజర్ నారాయణ ప్రసాద్ నాయక్, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సైబర్ వారియర్ కిశోర్, ఐవోబీ చీఫ్ మేనేజర్లు పర్వేజ్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HMDA అప్రూవ్డ్ ప్లాటు
★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

PLOT FOR SALE



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

WANTED
jobs Apply Now!
★హన్మకొండలోని ప్రముఖ లోన్స్ ఆఫీసు నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/-, సంప్రదించండి సెల్: 9440805391.
NTW-00

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

BUSINESS OFFER
★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565